

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న ఎన్ఆర్ఐలు

మాజీ ఎమ్మెల్యేకు ఎన్ఆర్ఐల స్వాగతం

మహబూబాబాద్, జనవరి 13 : మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బానోత్ శంకర్‌నాయక్‌కు అమెరికాలో ఎన్నారైలు బుచ్చిబాబు, శ్రీధర్, మనోహర్, భగవాన్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అమెరికాకు పని నిమిత్తం వెళ్లిన ఆయనను స్నేహితులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆయన వెంట కుమారుడు సూర్యచంద్ర, కుమార్తె తేజస్విని ఉన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

కేసముద్రం, జనవరి 13 : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన లచ్చమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 50 కిలోల బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిలువేరు సమ్మయ్యగౌడ్, సామల నర్సయ్య, జల్లె యాకాంబ్రం, పుట్ట ప్రభాకర్, చాగంటి యాదగిరి, చీకటి ప్రశాంత్, శీలం మహేశ్, ఎదరబోయిన ప్రశాంత్, పసునూరి ఉపేందర్, జినుకల శ్రీకాంత్, తాళ్లపాక శ్రీను, ఎం సంపత్, గడ్డం రాజు, ఎదరబోయిన రాజు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ

అబ్దుల్ అజీజ్

డోర్నకల్, జనవరి 13: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) డోర్నకల్ మండల కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి నామ నాగేశ్వర్‌రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ వివేక్ తెలిపారు. డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన మండల మహాసభలో జిల్లా ఎన్నికల అధికారి ఎస్‌కే యాకూబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎండీ అబ్దుల్‌అజీజ్, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటప్పయ్య, కోశాధికారిగా కాసు మారెడ్డి, ఉపాధ్యక్షులుగా డేవిడ్, అమీనా, కార్యదర్శులుగా ఎస్‌కే అమీన్, లక్ష్మీప్రసాద్, నాగరాజు, సీతారాములు, శాంతకుమారి, అనూష, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రామునాయక్, ఎఫ్‌డబ్ల్యూ కన్వీనర్‌గా రాములు, జిల్లా డెలిగేట్స్‌గా నిజామియా, నామవెంకటేశ్వర్లు, వివేక్, వరలక్ష్మి, ఎస్ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

ఎస్సైని కలిసి జమాండ్లపల్లి వాసులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 13 : మానుకోట రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దీపికారెడ్డిని మండలంలోని జమాండ్లపల్లి గ్రామస్తులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. గ్రామంలో నామిరెడ్డి జాయింట్ ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవానికి రావాలని ఆహ్వానించారు. సింగంశెట్టి బాబురావు, కర్పూరపు నరేశ్, విజయ్, నవీన్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల ఇరుముడి

కేసముద్రం, జనవరి 13: మండలానికి చెందిన పలువురు అయ్యప్పస్వాములు శనివారం కేసముద్రం విలేజ్ గ్రామంలో ఇరుముడి ధరించారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇల్లు అమ్మబడును

184 గజాల ఇంటి స్థలంలో 104 గజాల RCC Building 3 రూమ్స్ ఒకదానిలో అటాచ్ బాత్‌రూం, హాల్-స్టోర్ రూమ్. మిగిలిన 80 గజాలలో Open place. రెండు వైపుల నుండి దారి, Two Side Water Tap. సంప్రదించవలసిన చిరునామా: Machli Bazar, Jhanda, Hanamkonda.
9618328009
8919869665

డాక్యుమెంటు పోయినది

కానాల శ్రీకాంత్, S/o. వీరన్న, R/o. H.No. 11-16-95/G/103, కాశిబుగ్గకు చెందిన వారి ప్లాటు ఏనుమాముల శివారులోని మణికంఠ కాలనీ, రోడ్ నెం. 7, ప్లాట్ నెం. 22, డాక్యుమెంటు నెం. 1735/1982 మండిబజార్ ప్రాంతంలో పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.
9866732935

అంజనా హోమియో క్లినిక్

★అంజనా హోమియో క్లినిక్ డా ।।.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

LEASE/ RENT

★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

CHANGE OF NAME

★I, SHWETHA BINDU MASHETTI, R/o. H.No. 11-14-134, Manikanta Green Homes Apartment, Kasibugga, Warangal-506 002, T.S. Changed My Name as SWETHA GUNDA, W/o. Raghuram Gunda.
NT-319336

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జాతరకు ఏర్పాట్లు చేస్తున్నాం..

సంక్రాంతి రోజు నర్సింహస్వామి జాతర జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. జాతరలో భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలను కల్పించాలనే సంకల్పంతో రూ.లక్ష నిధులు కేటాయించి బోరు వేయించాం. రూ.15 లక్షలతో గుడి వరకు రోడ్డు పనులను పూర్తి చేయించాం. ఏటా సంక్రాంతి రోజున గ్రామంలో జరిగే నర్సింహస్వామి జాతరకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వం ఆలయానికి నిధులు మంజూరు చేయాలి. *– చింతల భాస్కర్‌రావు, గంట్లకుంట గ్రామ సర్పంచ్*

- ఏటా సంక్రాంతి రోజున అంగరంగ వైభవంగా జాతర
- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు
- ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని భక్తుల వేడుకోలు

భక్తుల కొంగుబంగారం యేనె నర్సింహస్వామి

నర్సింహస్వామి ఆలయం

పెద్దవంగర, జనవరి 13 : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్నారు యేనె నర్సింహస్వామి. పెద్దవంగర మండలం గంట్లకుంటలో ఉన్న ఈ ఆలయంలో ఏటా ఇక్కడ సంక్రాంతి పండుగ రోజున జాతర ఘనంగా జరుగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. వందల ఏళ్ల క్రితం గ్రామ శివారులోని యేనె గుండ్లలో స్వామివారు వెలిశారని, అప్పటి నుంచి ఇక్కడి భక్తులు తమ ఇలవేల్పుగా భావించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఓ చెట్టు కింద వెలిసిన స్వామివారు సుదీర్ఘకాలంపాటు అక్కడే పూజలందుకున్నారు. సుమారు 30ఏళ్ల కిందట గ్రామస్తులు విరాళాల ద్వారా సేకరించి చిన్న ఆలయాన్ని కట్టించారు. ఇక్కడ ప్రతి సంక్రాంతి రోజున జాతర జరుగుతుంది. జనం పెద్దసంఖ్యలో తరలివచ్చి నర్సింహస్వామిని దర్శించుకుంటారు. అయినా, ఆలయానికి వెళ్లడానికి సరైన దారి లేదు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ఆలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి రూ.15 లక్షల నిధులను విడుదల చేయించి రోడ్డును వెడల్పు చేయించారు. గతంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ గుడి వరకు సీసీ రోడ్డు, సోలార్ విద్యుత్ లైట్‌ను ఏర్పాటు చేయించారు. సంక్రాంతి రోజున మాత్రమే జరిగే జాతరకు మహబూబాబాద్, సూర్యాపేట, జనగామ, వరంగల్ రూరల్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిధులు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక నిధులతో ఆలయం వరకు వేసిన ఫార్మేషన్ రోడ్డు (ఫైల్)

ఆలయంలో కొలువుదీరిన నర్సింహస్వామి ప్రతిమలు

ప్రభుత్వం అభివృద్ధి చేయాలి..

వందల ఏళ్ల క్రితం వెలిసిన నర్సింహస్వామి గుడిని ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఆలయం వద్దకు సీసీ లేదా తారు రోడ్డును వేయించాలి. మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక నిధులతో పాటు గతంలో మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ అందించిన నిధులతో ఆలయం కొంత అభివృద్ధి చెందింది. అలాగే దీపదూప నైవేద్యానికి ప్రతి నెలా నిధులను ప్రభుత్వమే ఇవ్వాలి. వారానికి ఒక రోజు కాకుండా ప్రతిరోజూ పూజలు నిర్వహించేలా జిల్లా ఎండోమెంట్ అధికారులు చర్యలు చేపట్టాలి. ఆలయ అభివృద్ధికి ప్రవాస భారతీయులు, ప్రజాప్రతినిధులు, సహకరించాలి. *–శ్రీరాం జ్యోతిర్మయి, జడ్పీటీసీ; పెద్దవంగర*

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 13: విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 'వెవా' జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు విజయ్‌కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొరివి సుధాకరాచారి, వెంకటాచారి, రాగి వీరభద్రాచారి, మహేశ్వరం కృష్ణారావు, పోలోజు శ్రీనివాస్, బోగోజు సురేశ్, అక్కెర శంకర్, సిరికొండ విక్రమ్‌కుమార్, సమ్మ రాజు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

బహుమతులు అందుకున్న మహిళలతో సంస్థ ప్రతినిధులు, నాగవాణి

'హార్ట్‌ఫుల్ నెస్'లో ముగ్గుల పండుగ

చిన్నగూడూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జయ్యారంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్యాత్మిక ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 200 మంది ఆడబిడ్డలు ఉత్సాహంగా పాల్గొని ముంగిళ్లను రంగవల్లులతో అలంకరించారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సుంకరనేని నాగవాణి ముఖ్య అతిథిగా హాజరై విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందించారు. ధాన్యం చేస్తే మహిళలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ధైర్యంగా నిర్ణయాలు తీసుకొని అన్ని రంగాల్లో రాణించగలరన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ, ఎంపీటీసీ వల్లూరి పద్మ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, శిక్షకులు నరేందర్, వెంకటయ్య, విజయ, జనార్దనాచారి, కేశవరావు, కవిత, జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో తనిఖీ

డోర్నకల్, జనవరి 13 : డోర్నకల్ రైల్వే స్టేషన్‌ను ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ (పీసీవోఎం) నాగ్య శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డీఆర్‌సీసీ మెంబర్లు ఖాదర్‌పాషా, మైనుపాషా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్‌పుల్ ప్యాసింజర్, విజయవాడ –కాజీపేట ప్యాసింజర్లను పునరుద్ధరించాలని కోరారు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్, నర్సాపూర్–నగర్సల్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్–తిరుపతి పద్మావతి ఎక్స్‌ప్రెస్, కరీంనగర్–తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించారు. ఆయన వెంట ఏడీఎన్ ప్రకాశ్‌సింగ్, మాజీ డీఆర్‌యూసీసీ మెంబర్లు ఖాదర్, మైనుపాషా, ఎస్ఎస్ శోభన్‌ప్రసాద్, ఐవోడబ్ల్యూ ద్రోణాచార్య, టీఐ మోహన్ కుమార్, సీఎన్‌డబ్ల్యూ బాబు పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలిస్తున్న పీసీవోఎం నాగ్య

ఆటల పోటీలు

నెల్లికుదురు, జనవరి 13: మండల కేంద్రంలోని కాకతీయ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు తాడు గుంజుడు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మద్ది లింగమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడలు ప్రారంభం

దంతాలపల్లి, జనవరి 13: మండల కేంద్రంలో యువ ఐక్యత క్రీడా ఉత్సవాల ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను శనివారం దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వేణు మాధవ్‌రెడ్డి ప్రారంభిచారు. కబడ్డీలో మొదటి బహుమతి రూ.10,016, ద్వితీయ రూ.6016, వాలీబాల్ మొదటి బహుమతి రూ.6016, ద్వితీయ రూ. 3016 నగదుతోపాటు మెమెంటో అందిస్తామని క్రీడల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీటీ ప్రవీణ్‌రెడ్డి, నవీన్, వాసు, ఉమేశ్, నెహ్రూ, రామకృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

పాడె మోసిన మాజీ మంత్రి దయాకర్‌రావు

బీకునాయక్ పాడె మోస్తున్న దయాకర్‌రావు

తొర్రూరు, జనవరి 13: తొర్రూరు మండలం పెద్ద మాంగ్యతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ జాటోత్ బీకూనాయక్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం బీకూనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని, బీకూనాయక్ పాడె మోశారు.

దీప్తి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కిషన్ నాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 13 : దీప్తి మృతిపై సమగ్ర విచారణ చేయించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. వరంగల్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ రెండో సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థిని హాస్టల్ గదిలో అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. ఆమె మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో కుర్ర మహేశ్, యాకయ్య, రమేశ్, ఐలేశ్, మోతీలాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్, రమేశ్

తొర్రూరు, జనవరి13 : ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేశ్ మాదిగ తెలిపారు. మహాజన నేత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు శనివారం డివిజన్ కేంద్రంలోని హైస్కూల్‌లో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 సంవత్సరాలుగా ఎస్సీ కులాల ఉపకులాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, చట్టబద్ధతకు కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో మాదిగలను, మాదిగ ఉపకులాలను సమీకరించి దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తొర్రూరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడిగా తలారి అశోక్, మండల ప్రధాన కార్యదర్శిగా తలారి సురేశ్, అధికార ప్రతినిధిగా మహంకాళి జగన్, ఉపాధ్యక్షుడిగా ఏకస్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య మాదిగ, డివిజన్ కో ఆర్డినేటర్ నకిరకంటి వెంకన్న మాదిగ పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు

మహబూబాబాద్ రూరల్, జనవరి 13 : పట్టణ శివారు ప్రాంతాలను శనివారం తెల్లవారు జామున మంచుతెరలు కమ్మేశాయి. శనిగపురం, ఈదులపూసపల్లి, గాంధీపురం, జమాండ్లపల్లి తదితర ప్రాంతాల్లో ఉదయం దట్టమైన పొగమంచు కురిసి ప్రజలు ఇబ్బందిపడ్డారు. రహదారులపై భారీ వాహనాలు, ద్విచక్రవాహనదారులు లైట్లు వేసుకొని జాగ్రత్తగా ప్రయాణించారు. మార్నింగ్ వాక్ చేసేవారు సైతం మంచులోనే నడిచారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 13 : మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ, అన్ని రంగాల్లో బలోపేతం కావాలని మన గ్రోమోర్ మేనేజర్ శివకోటిరెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం మండలంలోని జంగిలికొండ గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు సర్పంచ్ పంజాల యాకసాయిలు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైల్ స్టోర్ మేనేజర్ నరేందర్, శేఖర్ పాల్గొన్నారు.

కొత్తగూడలో ముగ్గుల పోటీలు

కొత్తగూడ: కొత్తగూడ మండల కేంద్రంలోని పాతబాయ్స్ హాస్టల్‌లో ఆవరణ జవహర్‌లాల్ నెహ్రూ యువజన సంఘం (జేఎల్ఎన్‌వైసీ) ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కనుకజీఎల్ నగర్, కొత్తగూడ టౌన్, బూర్గుగుంపు, కుమ్రంభీం కాలనీల మహిళలు, యువతులు పాల్గొని ముగ్గులు వేశారు. మైదం ప్రభకు ప్రథమ బహుమతి రూ.5వేలు, కీర్తిప్రియకు ద్వితీయ రూ. 4వేలు, శిల్పకు తృతీయ రూ. 3వేలు, రమకు నాల్గవ బహుమతి రూ. 2వేల నగదుతోపాటు మెమెంటోను అందించినట్లు ఎంపీపీ విజయ, జడ్పీటీసీ పుష్పలత, మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి తెలిపారు. సంఘం అధ్యక్షుడు మల్లెల రణధీర్, గ్రామపెద్దలు, యువజన సంఘం నాయకులు మల్లెల రాము, మిడతపల్లి యాకయ్య, యాదగిరి, గట్టయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

కొత్తగూడ: విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్రాంతి శుభాకాంక్షలు

– కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 13 : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ఇంటికి చేరే శుభవేళ జరుపుకొనేదే సంక్రాంతి పండుగని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం ఆయన జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళ రైతుల కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 13 : పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అమరావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లకు సైతం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్‌గా రాజేందర్

ఇనుగుర్తి, జనవరి 13: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి 21 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరుగనున్న 'యోనెక్స్ సన్‌రైజ్ ఇండియా' ఓపెన్ వరల్డ్ టూర్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రమేశ్‌కుమార్, రమేశ్‌రెడ్డి తెలిపారు.

రైలు నుంచి పడి ఒకరికి గాయాలు

కేసముద్రం, జనవరి 13: మండలంలోని ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి పడి ఒకరికి గాయాలయ్యాయి. సింహపురి ఎక్స్‌ప్రెస్ రైల్‌లో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడ్డాడు. అతడిని 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు.

14 నుంచి 'పుష్‌పుల్' ప్రారంభం

డోర్నకల్, జనవరి 13 : కాజీపేట–విజయవాడ వెళ్లే పుష్‌పుల్ ప్యాసింజర్ ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు శనివారం రైల్వే అధికారులు తెలిపారు. 20వ తేదీ వరకు నడవనున్నట్లు తెలిపారు.

కరెంట్ కోతలతో ఇబ్బందులు

గార్ల, జనవరి 14: కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందిపడుతున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్ శనివారం తెలిపారు. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంట్ ఇవ్వడం లేదని, రైతులు లక్షల్లో పెట్టుబడితో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ అధికారులు డీఈఈ, ఏడీఈకి ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్రాంతి సందడి

తొర్రూరు, జనవరి 13 : డివిజన్ కేంద్రంలో సంక్రాంతి సందడి కనిపించింది. పండుగను సొంత ఊళ్లలో జరుపుకోవడానికి జనం పట్టణాలు వదిలి కుటుంబాలతో కలిసి పల్లెబాట పట్టారు. శనివారం దుకాణాసముదాయాల్లో రద్దీ కనిపించింది. ముగ్గులకు కావాల్సిన రంగులు, నోముల సామగ్రి, పతంగులు, దారం చరఖాలు, రకరకాల పూలు, రేగుపండ్లు, సరుకుల కొనుగోళ్లతో పట్టణంలోని పలు ప్రాంతాలు బిజీబిజీగా మారాయి. పిల్లల నుంచి పెద్దల వరకు వివిధ రకాల పతంగులను ఎగరవేయడానికి కొనుగోళ్లు చేపట్టారు. పండ్లు, కూరగాయలు, పూల కొనుగోళ్లతో పట్టణంలోని ఎల్‌వైఆర్ రోడ్డు, బస్టాండ్ సెంటర్, సమీకృత మార్కెట్ ఏరియాలు సందడిగా మారాయి. సంక్రాంతి సందర్భంగా తొర్రూరు సకినాలు, గారెలు, అరిసెలు, లడ్డూల వంటి పిండివంటల తయారీతో మహిళలు బిజీబిజీగా కనిపించారు.

చిల్కోడులో వాలీబాల్ పోటీలు

డోర్నకల్, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా చిల్కోడు గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ పోటీలను దాతలు గుణ్ణం సత్యనారాయణ, రాయల వెంకటేశ్వర్లు, రామణబోయిన రాజు, అనంతుల ఉపేందర్ సహకారంతో శనివారం నిర్వహించారు. పోటీలను దాతలు ప్రారంభించారు.

ర